క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత
పెంట్లవెల్లి: మండలంలోని గోపులాపూర్ గ్రామానికి చెందిన బోయ జమ్ములమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తాడూరు భాస్కర్ రెడ్డి, గోపాల్‌లు శుక్రవారం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మేకల గోపాల్, వెంకటనర్సింహారెడ్డి, లోకం గౌడ్, సత్యనారాయణ, అంజి, రాజు, వెంకటేష్, పెంటయ్యలు పాల్గొన్నారు.
బిజినేపల్లి: మండలంలోని నందివడ్డెమాన్ గ్రామానికి చెందిన డొక్క నరసింహ(55) అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం గ్రామానికి చెందిన శెట్టి రాజేష్, విష్ణువర్ధన్‌రెడ్డిలు బాధిత కుటుంబానికి రూ.5000 అందజేశారు. డొక్క చిన్నయ్య, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

వాటర్ ఫిల్టర్ వితరణ
ఉప్పునుంతల: మండలంలోని అయ్యవారిపల్లి పాఠశాలకు శుక్రవారం మాజీ ఎంపీటీసీ బూరం మల్లేష్ వాటర్ ఫిల్టర్‌ను ఉచితంగా అందజేశారు. దాతను ఉపాధ్యాయులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జంగయ్య, ఉపాధ్యాయురాలు సరస్వతి, గ్రామస్తులు వెంకట్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ కాలం పొడిగింపుపై హర్షం
ఉప్పునుంతల: ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పీఏసీఎస్) పాలకవర్గం పదవీ కాలం మరో ఆరు నెలలు పొడగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పీఏసీఎస్ అధ్యక్షుడు సత్తు భూపాల్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సహకార శాఖమంత్రితోపాటు ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, డీసీఎంఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదాన శిబిరం
కందనూలు: జిల్లా కేంద్రంలో మైల్‌స్టోన్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 105 యూనిట్ల రక్తాన్ని పాలమూరు రక్తనిధి వారి ఆధ్వర్యంలో సేకరించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాడి రైతులకు ప్రశంసా పత్రాల పంపిణీ


వెల్దండ: తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్(విజయ తెలంగాణ డైయిరీ) ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రావిర్యాల పాడి రైతులకు ఉత్తమ ప్రశంసా పత్రాలను విజయడైయిరీ చైర్మెన్ గుత్త అమిత్‌రెడ్డి, ఎండి చంద్రశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం పాడిరైతులు ఆర్. శ్రీనివాసులు, ప్రశాంత్‌రెడ్డి, కె. శ్రీనివాసులు, ఎండీ యాకూబ్, కృష్ణ, వెంకటయ్య, ద్యాప వీరారెడ్డిలకు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపసంచాలకులు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక
అమ్రాబాద్: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ వార్డు సభ్యులు నోముల జగన్‌గౌడ్ శుక్రవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

విష్ణు సహస్ర పారాయణం
మన్ననూర్: గ్రామంలోని వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో లింగమయ్య కాలనీకి చెందిన నల్లపోతుల లక్ష్మి స్వగృహంలో శుక్రవారం విష్ణు సహస్ర పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో నిమ్మల నర్సమ్మ, జయమ్మ, సరస్వతి, ప్రభావతమ్మ, పార్వతమ్మ, లక్ష్మి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

‘ప్రతి తండాకు శుద్ధజలం అందిస్తా’


కల్వకుర్తి రూరల్: ప్రతి తండాకు స్వచ్ఛమైన తాగునీటి అందిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండలం తర్నికల్ తండాలో రూ.1.50 లక్షలతో ఏర్పాటుచేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, ప్రజలకు విద్య, వైద్యం, మెరుగైన ఉపాధి కోసం తమ సంస్థ పనిచేస్తుందన్నారు. తండాలోని దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పవన్‌కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సోమ్లా నాయక్, రాజు నాయక్, దీప్లా నాయక్, గోపాల్, చిన్న, వినోద్, గణేష్, ఆనంద్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.


తెలకపల్లిలో నెహ్రూ చౌరస్తాలో విద్యార్థుల కోలాటం


వెల్దండలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


బిజినేపల్లి మండలం వట్టెం నవోదయ విద్యాలయంలో విద్యార్థుల ప్రదర్శనలు


కొల్లాపూర్ కోర్టులో హాజరైన జడ్జిలు, న్యాయవాదులు


కల్వకుర్తి మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఆర్డీఓ జనార్దన్

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం 79వ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, పార్టీ కార్యాలయాల వద్ద అయా శాఖల అధికారులు, పార్టీల నాయకులు జెండాను ఎగురవేశారు. మిఠాయిలు పంచిపెట్టారు.

■ నాగర్‌కర్నూల్ పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

■ కలెక్టరేట్‌లో కలెక్టర్ బాదావత్ సంతోష్ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఎంతో మంది త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు.

■ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ జాతీయ జెండాను ఎగురవేశారు. జాతి సమగ్రత కోసం పోలీసులు పాడుపడాలని కోరారు.

■ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ వద్ద ఎమ్మెల్యే వంశీకృష్ణలు జాతీయ జెండాకు వందనం చేశారు.

■ కొల్లాపూర్ పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ భన్సీలాల్ హాజరయ్యారు.

■ కల్వకుర్తి సీనియర్ సివిల్ కోర్టులో జడ్జిలు శ్రీదేవి, కావ్యలు పాల్గొన్నారు.

■ తెలకపల్లిలో విద్యార్థులు పురవీధుల గుండా ప్రభాతభేరి నిర్వహించారు. దేశనాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

■ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రావు జెండా ఎగురవేశారు.

■ అచ్చంపేట, బిజినేపల్లి, తాడూరు, తిమ్మాజిపేట, పెద్దకొత్తపల్లి, ఉప్పునుంతల, బల్మూరు, చారకొండ, దోమలపెంట, మన్ననూరు, వంగూరు, పెంట్లవెల్లి, కోడేరు, వెల్దండ, అమ్రాబాద్, ముప్పన్నెల జెండా రెపరెపలాడింది.


కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న కలెక్టర్ బాదావత్ సంతోష్


పెంట్లవెల్లి తహసీల్దార్ కార్యాలయంలో ..


ఊర్కొండ తహసీల్దార్ కార్యాలయంలో..


తాడూరు తహసీల్దార్ కార్యాలయంలో..


ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్‌రఘునాథ్


కోడేరులో..


బ్రహ్మగిరిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు


నాగర్‌కర్నూల్ బీజేపీ కార్యాలయంలో..


అమ్రాబాద్ ఎంపీడీఓ కార్యాలయంలో..


మన్ననూర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఉద్యోగులు


ఉప్పునుంతల తహసీల్దార్ కార్యాలయం వద్ద..



బల్మూర్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి

ఘనంగా మైసమ్మ ఆలయ వార్షికోత్సవం

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని మైసమ్మ దేవాలయ 11వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఆలయంలో పూజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. వేకువజాము నుంచి భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చారు. లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. పూజలలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు ఎడ్మ సత్యం, రాచోటి శ్రీశైలం, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఎస్ఐ మాధవ రెడ్డి దేవాలయ కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్, రాములు, శ్రీకాంత్, లక్ష్మీనరసింహ, రవి గౌడ్, నరసింహ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న నాయకులు

దాతల సహకారం అభినందనీయం
కందనూలు: పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ మండలం పెద్దముద్దునూరులో ఎన్నారై చిట్టినేని శ్రీనివాస్‌రావు తన తల్లిదండ్రులు చిట్టినేని కౌసల్యమ్మ, బాలకిషన్‌రావు జ్ఞాపకార్థం రూ.1.80 కోట్లతో నిర్మించిన ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, త్రిదండి చిన్నజీయర్‌స్వామితో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కూచుకుళ్ల ఫౌండేషన్ ద్వారా పాఠశాలలకు గ్రీన్ బోర్డులు పంపిణీ చేయిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

ఐడీ కార్డులు పంపిణీ


పెద్దకొత్తపల్లి: మరికల్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు టై, బెల్టులు, ఐడీ కార్డులను, వాటర్ ప్రూఫ్ ఆర్వోఆర్ ప్లాంట్‌ను మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని చదువాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సత్యం, చిన్నయ్య, కృష్ణవేణి, హీమామ్‌గౌడు, రాములు,హబీబ్, నిరంజన్, వెంకటస్వామి,నరేంద్రచారి, ఈశ్వర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న గెల్వలాంబ బ్రహ్మోత్సవాలు
వంగూరు: మండల కేంద్రంలో గెల్వలాంబమాత బ్రహ్మోత్సవాలు మూడోరోజు శుక్రవారం కొనసాగాయి. ముదిరాజ్ కులస్తులు భాజాభజంత్రీలు, మేళతాళాల మధ్య మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లారు. అమ్మవారికి బోనాలతో పాటు గండదీపాలను సమర్పించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డిలు అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. అంతకు ముందు నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు.

దాతల సహకారం వినియోగించుకోవాలి
తాడూరు: దాతలు అందించే సహాయ సహకారాలను వినియోగించుకోవాలని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని యాత్మతాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాత గ్రామానికి చెందిన జైపాల్ రెడ్డి రూ.5వేలు విలువగల కంప్యూటర్, రాజేందర్ రెడ్డి రూ.20వేలు విలువ చేసే క్రీడాసామాగ్రిని అందించారు. మాజీ సర్పంచ్ కుర్మయ్య, హెచ్‌ఎం ప్రసన్న, కృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, శివరాజు, ఎర్రన్న మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

కందనూలు: గత సంవత్సరం పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులలకు ప్రభుత్వం నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేసింది. ప్రతిభ కనబర్చిన జెడ్పీహెచ్‌ఎస్, కేజీబీవీ, ఉర్కొండ పాఠశాలల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున చెక్కును అందజేశారు. అలాగే ఇంటర్ సెకండియర్ బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కే. అరవింద్ 874/1000 టీజీఎంఎస్ కోడేరు, జి లౌక్య టీజీఎంఎస్ కోడేరు, ఎం. శ్రావణి కేజీబీవీ చారకొండ, పి. హేమలత కేజీబీవీ కల్వకుర్తి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10 వేలు అందజేశారు.

లింగాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన పలువురు విద్యార్థులకు శుక్రవారం పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి శాయిన్‌పేటకు చెందిన రిటైర్డు డిప్యూటీ సబ్ రిజిస్ట్రార్ సోమిసెట్టి చంద్రశేఖర్ నగదును అందజేశారు. శివ యాదవ్‌కు రూ. 1,116లు, స్వదన్ దీప్ సింగ్‌కు రూ.516లు, వరుణ్‌కుమార్‌కు రూ.516లు, అదే విధంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రీన్ బోర్డును అందజేశారు. రాయవరం ప్రాథమిక పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులకు ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లంగొండ రాజు బూట్లు. యూనిఫాం పంపిణీ చేశారు.

ప్రాథమిక పాఠశాలకు కుర్చీల వితరణ

తిమ్మాజిపేట: మండలంలోని ఎదిరేపల్లిలో శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు భాగ్యలక్ష్మి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 20 కుర్చీలను బహూకరించారు. పాఠశాల అధ్యాపకులకు కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, శివ, యాదగిరి, మహేష్, గోవర్ధన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శివ, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.


తిమ్మాజిపల్లి ఎదిరేపల్లిలో ఉపాధ్యాయులకు అందజేసిన కుర్చీలు

స్పోర్ట్స్ దుస్తులు..
చారకొండ: మండలంలోని జూపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు జూపల్లి గాంధీజీ యువజన సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు నాయిని పరంజ్యోతి, వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావులు స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా జూపల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

తిర్మలాపూర్ జలదిగ్బంధం


బ్రిడ్జి పైనుంచి పారుతున్న వరద

తాడూరు: గత మూడు రోజులుగా కురుస్తునవర్షాలకు మండలంలోని చర్లాతిర్మలాపూర్ జలదిబ్బంధం అయ్యింది. గ్రామం చుట్టూ వరద చేరుకోవడంతో గ్రామస్తులు బయటకు వచ్చేందుకు వీలులేకుండా పోయింది. దీంతో ఇంటికే పరిమితం అయ్యారు. రాకపోకలు నిలిచిపోయాయి. 20 ఏళ్ల కిందట నిర్మించిన బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తోంది. జిల్లా కేంద్రానికి కుమ్మెర నుంచి వెళ్లాలనుకున్నా వరద నీరు నిలిచింది. గ్రామానికి మూడు వైపులా వరద నీరు వస్తుండండటంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు.

అలుగు పారిన చీకటి చెరువు
లింగాల: మండలంలోనే అతి పెద్ద చెరువు చీకటి చెరువు అలుగు పారుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులోకి భారీగా నీరు చేరడంతో అలుగు పారుతోంది. స్థానికులు అలుగు దగ్గర చేపలను పడుతూ సందడి చేశారు. మండలంలోని పలు చెరువులు, కుంటల జలకళ సంతరించుకుంది.

బీసీ రిజర్వేషన్‌కు ప్రభుత్వం కట్టుబడి ఉంది


మాట్లాడుతున్న రాజేందర్

అచ్చంపేట రూరల్: బీసీ రిజర్వేషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ సంఘాల ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు బీసీ రిజర్వేషన్‌పై చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపించారన్నారు. ఈనెల 17న అచ్చంపేటలో అన్ని బీసీ కుల సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నామని, అలాగే ఈనెల 20న బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అమ్రాబాద్ సింగిల్ విండో చైర్మన్ పోశం గణేష్, నాయకులు కాశన్నయాదవ్, హరినారాయణ గౌడ్, శరత్ గౌడ్, రామయ్య, రాజారాంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.